జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 14-9-2025 పేజీలు : 9






బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రావాల్సిన

## బకాయిలు వెంటనే చెల్లించాలి

- కళాశాల బంద్ కి మద్దతు తెలిపిన యాజమాన్యాలు
- ఈనెల 18 లోగా బకాయిలు చెల్లించాలి
- బంద్ బాటలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్

జమ్మికుంట, సెప్టెంబర్13( ప్రజాజ్యోతి ):
జమ్మికుంటలోని న్యూ మిలీనియం స్కూలు లో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాల సమావేశం నిర్వహించారు.. కొన్ని సంవత్సరాలుగా ఈ స్కూళ్లకు విద్యార్థుల కు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్ మీడియట్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాల వలె స్కూళ్లు సహాయ నిరాకరణ బాటలో పయనించాలని నిర్ణయించారు. సుమారు యాబై స్కూళ్ల యాజమాన్యాల పాల్గొన్న ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న యాదగిరి శేఖర్ రావు హాజరై రెండు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు..

మిగతా 3లో...



## స్పందన కరువు

**కరీంనగర్ సెప్టెంబరు 13:**
మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తోంది. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ఏప్రిల్, మేలో మొదలై ఆగస్టు చివరి వరకు ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో నీటి నిల్వ సామర్థ్యం బట్టి చేప పిల్లలు వదిలేవారు. కానీ ఈ యేడాది చేప పిల్లల పంపిణీ ప్రక్రియ ఆలస్యమవుతోంది. ఇందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడమే కారణంగా తెలుస్తోంది. జిల్లాలో ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లో చేప పిల్లల పంపిణీ కోసం ఆగస్టు 18న నోటిఫికేషన్ జారీ చేశారు. టెండర్ల దాఖలుకు ఆగస్టు 30 వరకు గడువు విధించారు. కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఈనెల 1న మరోసారి టెండర్లు ఆహ్వానించారు. ఈనెల 8వ తేదీ వరకు టెండర్లను దాఖలు చేయడానికి గడువుగా విధించారు. రెండోసారి కూడా కాంట్రాక్టర్లు ఎవరూ టెండర్లు దాఖలు చేయలేదు. దీంతో మూడోసారి గడువు పొడిగిస్తూ ఈనెల 8వ తేదీన టెండర్లు ఆహ్వానించారు.



ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ

## అభివృద్ధికి అడుగులు

5 లో..

- వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం
- సులభ దర్శనం... మెరుగైన వసతులు ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక తో కృషి
- మొదటి దశలో 111 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ పనులు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రత్యేక చొరవ తో 47.86 కోట్లతో 80 ఫీట్ల ఆలయ రోడ్డు విస్తరణ పనులు

# ఇంటింటికి సంక్షేమ పథకాలను తీసుకెళ్దాం

- డివిజన్లలో మీరే కథానాయకులై పనిచేయండి
- వార్డు ఆఫీసర్లు,మిగితా అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేట్టు చూడండి
- నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దిశా నిర్దేశం




**కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 13,(ప్రజాజ్యోతి)**
ప్రతి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజాపాలనను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ యొక్క చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జండా ఎగురవేయాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన నగర కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో డివిజన్ల అధ్యక్షులకు, ఇంచార్జిలకు నగర కాంగ్రెస్ నాయకులకు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని కరీంనగర్ లో ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అదేవిధంగా డిసిసి అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ ను ఆనుకొని ఉన్న చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యంతో పాటు అందరి పర్యవేక్షణలో కరీంనగర్ కార్పోరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని దీంట్లో ఎటువంటి సందేహం లేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.స్థానిక నాయకులు డివిజన్లలో కథానాయకులై పని చేయాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా చూడాలని ప్రతి ఇంటిని టచ్ చేయాలని నగరంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే అవకాశం ఉందని డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హులకు దక్కేలా చూడాలని బతుకమ్మ చీరలు పంపిణీ లో భాగస్వామ్యం కావాలని నరేందర్ రెడ్డి సూచించారు.పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని అందుకు నేనే ఉదాహరణ అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కార్పోరేటర్ టికెట్లు ఎవ్వరికి ఇవ్వాలో అధిష్టానం చూసుకుంటుందని ఆది ఏఒక్కరి చేతిలో ఉండదని నరేందర్ రెడ్డి అన్నారు.అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవ్వరమైనా పార్టీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకోవలసిందే అని మేము ఎన్నికల్లో పోటీ చేసినప్పటికి పార్టీ పదవులలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాల్సిందే అని నాకు ఎటువంటి గ్రూపులు లేవని అందరితో కలిసి నా శక్తి మేరకు పని చేస్తానని అన్నారు.మాజీ శాసన సభ్యుడు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ పార్టీలో పని చేసిన వారికి అక్కడక్కడ పోటీ చేసే అవకాశం రాకపోయినా వారికి తగిన ప్రాధాన్యత ఇచ్చి వేరే రకంగా పార్టీ అయినా అవకాశం కల్పిస్తుందని నేను నలభై ఏళ్లుగా గమనిస్తున్నానని అన్నారు.ఈ సమావేశంలో పలువురు డివిజన్ల భాధ్యులు మాట్లాడుతూ కొంతమంది అధికారులు కనీస సమాచారం ఇవ్వడం లేదని మాజీ కార్పొరేటర్లు చెప్పినట్టే వింటున్నారని నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సమావేశంలో సెల్స్ అధ్యక్షులు ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,లాయక్,జీడి రమేష్,చర్ల పద్మ,ఖమ్రోద్దీన్ ,ఎలగందుల మల్లేశం,కుర్ర పోచయ్య,అబ్దుల్ రహమాన్ అన్ని డివిజన్ల అధ్యక్షులు,ఇంచార్జులు ముఖ్యనా యకులు పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న కోనరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ

**కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచ్,ఫ్యాక్స్ డైరెక్టర్ తదితరులు**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**





**కొనరావుపేట: సెప్టెంబర్.13(ప్రజా జ్యోతి)**
కోనరావుపేట మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్బాసాని శంకర్ గౌడ్,మర్రిమడ్ల తాజా మాజీ సర్పంచ్ మాట్ల అశోక్,కొలనూరు ఫ్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు, మాజీ వార్డు సభ్యులు శంకరవ్వ, బొడ్డు కిషన్ సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారుఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీలో దొరల పాలనలో తమకు సరైన గుర్తింపు లేదని, బీసీ బిడ్డ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనిచేస్తామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య డైరెక్టర్ లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మాజీ ఎంపీటీసీ చారి ఫ్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి గోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు

# షిర్డీసాయి సన్నిదిలో చొప్పదండి కరీంనగర్ భజనమండలిలు



**చొప్పదండి, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):**
షిర్డీ ప్రధాన సాయి సంస్థాన్ ట్రస్టు ఆహ్వానమేరకు షిర్డీసాయి భజనమండలిల ఆద్వర్యంలో సాయి సన్నిదిలో ప్రత్యేక కార్యక్రమాలు భజన, పల్లకీసేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.చొప్పదండి, కరీంనగర్ షిర్డిసాయి భజనమండలి సభ్యులు, సాయి మహిళా సేవా సమితి సభ్యులు తరలివెళ్ళారు.దండె లింగన్న, లావణ్య, దూస రాము, లావణ్య, నలుమాచు చంద్రశేఖర్, పిట్టల రఘు, దండె క్రిష్ణ, జమున, పిట్టల లచ్చన్న, పద్మావతి, మంచికట్ల మల్లేశం, స్వతంత్ర భారతి, కొత్తపెల్లి శ్రీనివాస్, మంజుల , దూస లక్ష్మినర్సయ్య,శారద రమేష్, అరుణ, బ్రాహ్మణపెల్లి నాగరాజు, లత, సిరిపురం భూమయ్య, భారతి, మంద అంజయ్య, విజయలక్ష్మి చింతల రవి, వెంగళ భూమయ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ విభాగం



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 13:(ప్రజా జ్యోతి)**
తంగల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో టీజీటిడబ్ల్యూఆర్డీసీ (మహిళా) కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రెండవ రోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ విభాగం అధికారి శ్రీకాంత్ . ఈ సందర్భంగా గ్రామస్తులకు సైబర్ మోసాల వలలో చిక్కుకోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, సామాజిక మాధ్యమాల వినియోగంలో పాటించవలసిన భద్రతా చర్యల గురించి వివరించారు. రోజురోజుకీ పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, డిజిటల్ ఛీటింగ్‌లను గుర్తించడం, వాటికి సమయానుసారంగా స్పందించడం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాణిశ్రీ, కళాశాల అధ్యాపకులు ఎల్. అనుష, ఎం. సంధ్యారాణి, సుమతి, శారీరక విద్యా బోధకులు (%ాణ%) పాల్గొన్నారు.

# యువతలో చైతన్యం ,కట్టమైసమ్మ ఆలయ నిర్మాణం



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 13:(ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ యువత సామాజిక చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామ దేవత కట్టమైసమ్మ ఆలయాన్ని లక్ష రూపాయల వ్యయంతో పునర్నిర్మించి, ఆలయం వద్ద మెట్లు నిర్మించారు. ఈ కార్యక్రమంతో యువత ఇతరులకు ఆదర్శంగా నిలిచిందని గ్రామ పెద్దలు ప్రశంసించారు.యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి యువకుడు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని, గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్లా మధు, సింగిల్ విండో చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, డైరెక్టర్లు కందుకూరి గణేష్ గౌడ్, అబ్బిడి అనిల్ రెడ్డి, కులసంఘ పెద్దలు కపరవేని మల్లయ్య, కందుకూరి పర్శురాం గౌడ్, చీకటి కనకయ్య, కాంగ్రెస్ నాయకుడు మనోజ్ గౌడ్, కట్టమైసమ్మ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్‌తో తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13,(ప్రజాజ్యోతి)**
అనారోగ్యంతో బాధపడుతున్న సాక్షి రిపోర్టర్ భాస్కర్ ను శనివారం సుభాష్ నగర్ లోని ఆయన ఇంట్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యానికి సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజేందర్ రావు భాస్కర్ కు సూచించారు. రాజేందర్రావు వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాధన డిగ్రీ కళాశాల వివేకానంద జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే




**సుల్తానాబాద్ సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక సాధన డిగ్రీ కళాశాల వివేకానంద కళాశాలలో నూతనంగా చేరిన మొదటి సంవత్సరపు విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతూ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల చైర్మెన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్ ,సాధన డిగ్రీ కలశాల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునీందర్, వివేకానంద విద్య సంస్థల డైరెక్టర్ ఉమారాణి,వివేకానంద విద్య సంస్థల డైరెక్టర్ రవీందర్,పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత,సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రజిత పాల్గొని విద్యార్థులు రాబోయే కాలంలో ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అవరోధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలోవివేకానంద విద్య సంస్థల అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి

**కళాశాల బంద్ కి మద్దతు తెలిపిన యాజమాన్యాలు**

**ఈనెల 18 లోగా బకాయిలు చెల్లించాలి**

**బంద్ బాటలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్**




**జమ్మికుంట, సెప్టెంబర్13( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంటలోని న్యూ మిలీనియం స్కూలు లో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాల సమావేశం నిర్వహించారు.. కొన్ని సంవత్సరాలుగా ఈ స్కూళ్లకు విద్యార్థుల కు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్ మీడియట్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాల వలె స్కూళ్లు సహాయ నిరాకరణ బాటలో పయనించాలని నిర్ణయిం చారు. సుమారు యాభై స్కూళ్ల యాజమాన్యాల పాల్గొన్న ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న యాదగిరి శేఖర్ రావు హాజరై రెండు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.. పాఠశాల దసరా సెలవుల తర్వాత పునః ప్రారంభం కష్టతరం అవుతుందని అన్నారు. బాస్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు నీలు నీడలు కమ్ముకున్నాయని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిన అధికారులు, మంత్రులు ప్రజా ప్రతినిధులు వెళ్లి పాఠశాలలకు రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు.. పాఠశాలలు తిరిగి పునః ప్రారంభం చేయలేని పరిస్థితి ఉందని ఈ నెల 18 తేదీ లోపు బకాయిలు చెల్లించని పక్షంలో తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని అన్నారు.వృత్తి విద్యా కళాశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలలు వారి కార్యాచరణకు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం పూర్వ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరం సంజీవ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతి రెడ్డి , జమ్మికుంట పట్టణ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివార్ రెడ్డి కరీంనగర్, వరంగల్ జిల్లాల స్కూళ్ళ యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి)**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన పురస్కరించుకొని తెలంగాణ చౌక్లో బీసీ సంఘం నాయకులు కేక్ కట్ చేసి ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో ఆర్ కృష్ణయ్య జన్మదిన%శీ% సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య గత 50 సంవత్సరాలుగా బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుతున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో అమలవుతున్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ఉదాహరణ,గత ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఐదు రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఫీజు రియంబర్స్మెంట్ స్కీమ్ ని తీసుకువచ్చిన ఘనత ఆర్.కృష్ణయ్య దని కొనియాడారు. ఎన్నో ఉద్యమాల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి రెండు వేలకు పైగా జీవోలు సాధించిన ఘనత కూడా ఆయనకే సొంతం అన్నారు.నిత్యం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి ఆర్ కృష్ణయ్య అని, భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయుఆరోగ్యాలతో ఉండాలని ప్రజలకి మరింత సేవలు అందించాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గున్నాల కన్నాంబ, యూత్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బెల్లం నరేందర్,జిల్లా కార్యదర్శి నరాల శ్రీకాంత్, సూరజ్, రవి కుమార్, అశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

# అపోలో రిచ్ ఆస్పత్రిలో సెప్సిస్‌పై అవగాహన కార్యక్రమం

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి)**
ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది ప్రాణాలను బలి తీసుకుంటున్న సెప్సిస్‌పై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత అవసరం అని వైద్యులు సూచించారు. ప్రపంచ సెప్సిస్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని అపోలో రీచ్ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ తిరునాధర్, కార్డియో థొరాసిక్ %ఊ% వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ సంతోష్ దంగేటి మాట్లాడుతూ, శరీరంలో ఇన్ఫెక్షన్ అధికమై రక్తంలో వ్యాపించడం వలన అవయవాలు సరిగా పనిచేయకపోవడం సెప్సిస్, ఇది అత్యవసర వైద్య పరిస్థితి" అని వివరించారు.సెప్సిస్ ప్రధాన లక్షణాలుగా వారు అధిక జ్వరం లేదా చల్లర్లు, శ్వాసలో ఇబ్బంది, గుండె వేగం పెరగడం, గందరగోళం లేదా అయోమయం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఎలాంటి





ఇన్ఫెక్షన్ వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్స, పరిశుభ్రత పాటించడం, వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవడం ద్వారా సెప్సిస్‌ను నివారించవచ్చని వైద్యులు తెలిపారు.అపోలో రీచ్ ఆసుపత్రి పరిపాలనాధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్ మాట్లాడుతూ, సెప్సిస్‌ను సమయానికి గుర్తించి, వెంటనే సరైన వైద్య సహాయం పొందడం ప్రాణాలను కాపాడుతుంది" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ సౌజన్య, క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ సునీల్, డాక్టర్ రహీం పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

**ఆసరా పెన్షన్ల పెంపుపై వివక్ష చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం - వికలాంగుల జిల్లా అధ్యక్షులు వెల్మ బాపురెడ్డి**

**చొప్పదండి, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు ఆసరా పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచుతానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు వెల్మ బాపురెడ్డి డిమాండ్ చేశారు. వితంతు, వృద్ధాప్య, గీత, నేత, బీడీ కార్మికుల, ఇతర ఆసరా పెన్షన్లను 2000 రూపాయల నుండి 4000 రూపాయలు వరకు పెంచుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. డిసెంబర్ 9 వ తేదీ 2023 లో రాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల మందికి ఆసరా పెన్షన్ పెంచి న్యాయం చేస్తానని ఇంతవరకు పెంచకుండా తమపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆసరా పెన్షన్ పెంచి



న్యాయం చేయాలని బాపిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆసరా, పెన్షన్ దారులందరూ ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి ఇరవై రెండు నెలలు పూర్తి అయిన కొత్త ఆసరా పెన్షన్ మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 15 వ తేదీ న జిల్లాలోని అన్ని మండల తాహసిల్దార్ కార్యాలయల ముందు ఆసరా, పెన్షన్ దారుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేస్తామని, నిరసన కార్యక్రమానికి ప్రజా సంఘ నాయకులు, మహిళా సంఘం మహిళలు, ఆసరా పెన్షన్ దారులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# లిటిల్ ఐలాండ్ లో హిందీ దివస్

**చొప్పదండి, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):**
చొప్పదండి లిటిల్ ఐలాండ్ ఉన్నత పాఠశాలలో ముందస్తు హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందిన వారికి కరెస్పాండెంట్ కే. రవికుమార్ బహుమతి ప్రధానం చేశారు.కార్యక్రమంలో భాగంగా హిందీ ఉపాధ్యాయులు హిందీ భాష ప్రాముఖ్యత గురించి వివరించారు. హిందీ ఉపాధ్యాయులు టి. జీవన్ సింగ్ ,రజిత ,జ్యోతి ,మౌనిక భాగ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బొప్పాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శలు



ఎల్లారెడ్డిపేట (ప్రజా జ్యోతి సెప్టెంబర్ 13 )
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో వారం రోజుల వ్యవధిలో చనిపోయిన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు . బొప్పాపూర్ గ్రామపం చాయతీ వాటర్ మెన్ గా గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మారుపాక బాల ఎల్లయ్య వారం రోజుల క్రితం గుండెపోటుతో అకాల మరణం చెందారు.మృతుని భార్య లక్ష్మి తండ్రి నరసయ్య తల్లి లక్ష్మి లను. ఓదార్చారు గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల పద్మా రెడ్డి 25 కిలోల బియ్యం, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి 25 బియ్యం వెయ్యి రూపాయలు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంగరి కిష్టారెడ్డి 25 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది .అలాగే నాలుగు రోజుల క్రితం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఈరవేణి రమ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు .భర్త కృష్ణ దుబాయ్ లో ఉండి బ్రతుకుతెరువు కోసం కూలి పని చేసుకుంటున్నారు పిల్లలు లాస్య 8. ప్రణయ్ 6. శశాంక్ 2. ఉండగా వీరి పరిస్థితిని నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారిని చదివిపించే బాధ్యత ప్రభుత్వం పక్షాన తీసుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గుండాటి రామ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి నాయకులు మెండే శ్రీనివాస్ గంట బుచ్చా గౌడ్, మార్వాక సత్యం , బాల పోశయ్య ,ఇల్లందుల రాజిరెడ్డి ఉన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

**ఈ నెల 15న మండలంలో అమరవీరుల వర్ధంతి వేడుకలు..**

**హాజరుకానున్న సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్..**

**విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి...**



చిగురుమామిడి సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)
సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11నుంచి 17వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈనెల 15న సోమవారం చిగురుమామిడి మండలంలో జరగనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చిగురుమామిడిలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం,సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలో జరగనున్న సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని చెప్పారు. ఇందుర్తి ప్రాంతంలో పార్టీ కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన గునుకుల జనార్ధన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్తయ్య లతో పాటు అనేకమంది అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఇందుర్తిలో జరుగుతుందని అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా బైకు ర్యాలీ నిర్వహిస్తారని ఈ బైక్ ర్యాలీగా గాగిరెడ్డిపల్లి,సుందరగిరి ,చిగురుమామిడి ,రేకొండ,బొమ్మనపల్లి గ్రామాల మీదుగా వెళుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళు లర్పిస్థామన్నారు.అనంతరం మండలం నుండి మందాపూర్ కు వెళ్ళి నిజాం రజాకర్ పోలీసుల ఎన్కౌంటర్లో అనభేరి ప్రభాకర్ రావు తో పాటు మరికొంత మంది అమరులైన వారికి నివాళు లర్పించే కార్యక్రమం ఉంటుందని లక్ష్మారెడ్డి వివరించారు .మండలంలో జరిగే బైక్ ర్యాలీని,వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని లక్ష్మారెడ్డి కోరారు.

# బిజెపి సేవ పక్షం కార్యశాల

కోనరావుపేట:సెప్టెంబర్.13(ప్రజాజ్యోతి)
కొనరావుపేటమండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సేవ పక్షం మండల కార్యాశాల బీజేపీ మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించరు సేవ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో ప్రజలకు అనునిత్యం సేవలు అందించాలని స్వేచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు అలాగేసెప్టెంబర్ 17 న నరేంద్ర మోడీ జన్మదిన్నని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేయాలని. అదేవిధంగా సెప్టెంబర్ 18న నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి బూత్ లో కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమన్నీ విజయవంతం చేయాలని సెప్టెంబర్ 25 నా ప్రతి గ్రామ స్థాయిలో మొక్కలు నాటాలని అక్టోబర్ 2 నా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు అదేవిధంగా ప్రతి కార్యకర్త దేశీయ ఉత్పత్తులైన ఖాది వస్త్రాలను కొనుగోలు





చేయాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య అతిథులుగా రేగుల సంతోష్ బాబు పాల్గొన్నారు. కార్యక్రమం ఆనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వారిని సాల్వ తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్,సేవ పక్షం కన్వీనర్ చీకటి మధు,కో కన్వీనర్ పాలకుర్తి శ్రీనివాస్ వేల్పుల తిరుపతి, మాజీ సర్పంచి జిన్నా అనిల్,మరియు బీజేపీ ఉప అధ్యక్షులుఎల్ల సుధాకర్, చింతల పరుశురాం సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలందర్, జింక వెంకటి, మోతుకు మోహన్,నేరెళ్ల లింబయ్య, దుర్గం తిరుపతి,జితేందర్ రెడ్డి, బొంగు రవి, జెట్టి విజయ్, పోమిశెట్టి నాగరాజు, దండు శంకర్, యశోద రాజు,కదర్ల వికాస్, లంబ వేణు, మంగళంపల్లి తిరుపతి, మరియు కిషన్ కిట్టస్వామి పరుశరాములు సురేష్,జిన్నా రమేష్,తీగల జయశ్రీ,పొన్నం మహేష్,దుర్గ శంకర్, బాలరాజు, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలీసులచే ఇసుక ట్రాక్టర్ పట్టివేత

## వ్యక్తి అరెస్టు రిమాండ్



ఎల్లారెడ్డిపేట ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 13 )
ఎల్లారెడ్డిపేట మండలంలో బండ లింగంపల్లి గ్రామానికి చెందిన గూడూరు మనోహర్ వయసు 39 సంవత్సరాలు శనివారం రోజు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకొని కేసు నమోదు చేసిన ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి .ఈరోజు ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ నో గూడూరి మనోహర్ ను అరెస్టు చేసి సిరిసిల్ల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ పంపనయినది.ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# ఇద్దరు యువకులకు గంజాయి టెస్ట్

## -స్పాట్ లోనే పట్టేస్తున్న పోలీసులు

వీర్నపల్లి సెప్టెంబర్-13: (ప్రజాజ్యోతి)
గర్జనపల్లికి చెందిన ఇద్దరు యువకులకు గంజాయి టెస్ట్ చేసింది ఎస్ఐ లక్ష్మణ్ చెప్పారు. గంజాయి అనుమానితులైన ఆ ఇద్దరు యువకులకు యూరిన్ టెస్ట్ కిట్లతో పరీక్షలు జరిగాయి. గంజాయి సేవించిన వారిని యూరిన్ టెస్ట్ కిట్లతో స్పాట్ లోనే గుర్తిస్తుండడంతో వారిలో భయం మొదలైంది.

# నేటి కోడెల పంపిణీ రద్దు

## జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి
వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలలో ఆదివారం కోడెల పంపిణీ కార్యక్రమాన్ని అనివార్యకారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులందరూ గమనించాలని సూచించారు. కోడెల పంపిణీ మళ్లీ తదుపరి తేదీ ఎప్పుడు పంపిణీ చేస్తామనే విషయం ప్రకటిస్తామని ఈ ప్రకటన లో స్పష్టం చేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల పై ప్రభుత్వం నిర్లక్ష్యం

**కళాశాలలు బందు పిలుపునిచ్చినా స్పందించని ప్రభుత్వం**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య**



రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి )
రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తి వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్న దని, అందుకే పెండింగ్ ఫీజు రీయింబ ర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తు న్నదని ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య అన్నారు.బకాయిల విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఇంజనీరింగ్ సహా ప్రైవేటు ఉన్నత విద్యా కళాశాలలు సెప్టెంబర్ 15 నుంచి కళాశాలల నిరవధిక బంద్ కు పిలుపునిచ్చారని తెలిపారు. తరచూ విద్యార్థుల చదువుకు తీవ్ర ఆటంకాలు కలుగుతున్నా సర్కారులో చలనమే లేకుండా పోవడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.గత మూడేండ్ల నుంచి ఫీజు బకాయిలు రూ.8 వేల కోట్ల వరకు పూర్తిగా పెండింగ్లో ఉన్నాయని, వాటిలో పైసా విడుదల చేయకపోవడంతో విద్యార్థులతో పాటు కళాశాలల యాజమాన్యాలు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయా లని, లేనిపక్షంలో విద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వంపై ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు వెన్నెం రజిత రెడ్డి కి వెలిచాల రాజేందర్ రావు ఘన సన్మానం



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి) మహిళా కాంగ్రెస్ కరీంనగర్ నగర అధ్యక్షురాలుగా నియమితులైన వెన్నెం రజిత రెడ్డి శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించినందున సందర్భంగా రజిత రెడ్డికి రాజేందర్ రావు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రజిత రెడ్డి రాజేందర్రావును సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ నగర అధ్యక్షురాలుగా మహిళలకు నిరంతరం అండగా నిలవాలని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను పేద అందేలా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మహిళల సమస్యల పరిష్కారానికి రజిత రెడ్డి తన వంతు సహకారం అందించాలని పేర్కొన్నారు. నగర మహిళా విభాగానికి మంచి పేరు తీసుకురావాలనీ, పెద్ద ఎత్తున పలు కార్యక్రమాలు చేపట్టాలని రాజేందర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘిస్తూన్న ప్రైవేట్ పాఠశాలు

### - బిజెపి నేత, జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మొల్మురి శ్రీనివాస్



రామగిరి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా, రెండో శనివారం సెలవు దినమని స్పష్టమైన నిబంధన ఉన్నప్పటికీ పాఠశాలలు కొనసాగుతున్న, స్థానిక డి.ఈ.ఓ, ఎం.ఈ.ఓలు ' చూసి చూడనట్టు' వ్యవహరిస్తున్నారని బిజెపి నేత, జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మొలుమూరు శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పిల్లల దగ్గర అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ, కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా క్రీడా ప్రాంగణం, టాయిలెట్స్, బాత్రూములు లేని పరిస్థితుల్లోనూ పాఠశాలలు యథేచ్ఛగా నడుస్తున్నాయన్నారు. పైగా నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ పిల్లలకు రాయితీలు ఇవ్వాల్సి ఉండగా, అవి అమలు చేయకుండా విపరీతంగా ఫీజులు వసూలు చేస్తూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయనిపేర్కొన్నారు. అధికారులు అవినీతికి అలవాటు పడి కనీస చర్యలు తీసుకోవడం లేదనీ విమర్శించారు. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఆయనతో పాటు బిజెపి పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు

# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ అభివృద్ధికి అడుగులు

**వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం**

**సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు**

**2027 నాటికి ఆలయ అన్ని దశల పనులు పూర్తి చేయడమే లక్ష్యం**

**వేములవాడలో తీరనున్న ట్రాఫిక్ సమస్య , భక్తులకు అందుబాటులోకి రానున్న అన్ని వసతులు**





రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ -13 (ప్రజా జ్యోతి ) రాజన్న భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించే పనులకు శ్రీకారం చుట్టింది ప్రజా ప్రభుత్వం. వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ(వీ.టీ.డీ.ఏ) ఆధ్వర్యంలో ప్రధాన ఆలయ విస్తరణ, అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. వేములవాడ మూల వాగు నుంచి ప్రధాన ఆలయం వరకు బ్రిడ్జి, రహదారి నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా అన్ని నిర్మాణాలను ఆగమ శాస్త్రానుసారంగా పనులు చేపడుతూ భక్తులకు అన్ని వసతులు కల్పించేందుకు సర్వం సిద్ధమవుతుంది. వేములవాడ అభివృద్ధి ప్రణాళిక ఏకపక్షంగా కాకుండా, విస్తృత చర్చల అనంతరం ఖరారైంది. శృంగేరి పీఠాధిపతి ఆశీర్వాదం, పండితులు, ప్రముఖులు, పట్టణ పెద్దల సూచనలు, స్థానిక ప్రజల అభిప్రాయాలు, మీడియా వర్గాల సూచనలతో తుది రూపు దాల్చింది. ఆలయ నిర్మాణ డిజైన్ల ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు.

**మార్గం.. సుగమం.**

వేములవాడలో ఎన్నో దశాబ్దాల కల నెరవేరనున్నది. మూలవాగు నుంచి శ్రీ రాజ రాజేశ్వర ఆలయం వరకు ఇప్పుడు ఉన్న 40 ఫీట్ల రోడ్డు స్థానంలో 80 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్ల 86 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరియు వి.టి.డి.ఏ. వైస్ చైర్మన్ %d% కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గార్ల ప్రత్యేక చొరవ తో రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు అందజేసిన తరువాత కూల్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే మూల వాగు వద్ద స్థలాలు సేకరించి ఆ పనులు వేగంగా చేపట్టేలా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. రూ. 6 కోట్ల 56 లక్షలతో ప్రస్తుతం బ్రిడ్జి పనులు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో పాటు పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలు దూరం కానున్నాయి.

**ఆకర్షణీయంగా మహా మండపం, గోపురాలు**

మొదటి దశలోనే 111 కోట్ల రూపాయల వ్యయంతో మహా మండపం, నిత్య కల్యాణ మండపం, ధర్మ గుండం పునరుద్ధరణ, కొత్త రాజ గోపురాలు ఆకర్షణీయంగా నిర్మించేందుకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం విశాల ప్రాకారాలు, ప్రత్యేక క్యూ లైన్లు కూడా సిద్ధమవుతున్నాయి. రాబోయే దశల్లో గుడి చెరువు ఘాట్ అభివృద్ధి, బండ్ సుందరీకరణ, (బ్యూటిఫికేషన్), మల్టీ లెవెల్ పార్కింగ్, వాహనాల కోసం విస్తృత స్థలాలు కూడా అభివృద్ధి కానున్నాయి. అలాగే షాపింగ్ కాంప్లెక్సులు, హెల్ప్ డెస్క్, సాంస్కృతిక వేదికలు ఏర్పాటు కానున్నాయి. ఆలయం వద్ద రూ. 25 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు వీలు కానున్నది.

**ఒకేసారి వెయ్యిమంది భోజనం చేసేలా**

రూ. 35.25 కోట్లతో అన్న దానసత్ర భవనం నిర్మాణం జరుగుతోంది. ఒకే సారి వెయ్యి మంది భోజనం చేసే డైనింగ్ హాల్, 600 మందికి వెయిటింగ్ హాల్, లడ్డూ తయారీ కేంద్రం, ఆధునిక వంట శాలలు అందించగల సామర్థ్యం కలుగనుంది.

**కొత్త నిర్మాణాలకు**

వేములవాడలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పాత కట్టడాల కూల్చివేత, కొత్త నిర్మాణాలకు స్థలం సిద్ధం చేసే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీ యంత్రాలతో పాత గోడలు, నిర్మాణాలను తొలగించి శుభ్రపరిచే ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్ట్ కింద ?150 కోట్ల వ్యయంతో రహదారుల విస్తరణ, ?3.40 కోట్లతో భూసేకరణ, కంపౌండ్ వాల్ నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు, మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.

**భీమేశ్వర ఆలయంలో పనులు.**

శ్రీ బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ. 10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ. 12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకున్నాయి. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ. 3 కోట్ల 44 లక్షలతో కళ్యాణ మండపం, హోమా, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు కొనసాగుతున్నాయి.

**రాజన్న కోడెల సంరక్షణపై ప్రత్యేక దృష్టి**

వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కు కోడెల సంరక్షణకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గోశాలలో సీ.సీ ఫ్లోరింగ్, షెడ్లు నిర్మింపజేశారు. ఇతర పారిశుద్ధ్య పనులు నిత్యం చేయిస్తున్నారు. ఇప్పటిదాకా చిన్న సన్నకారు రైతులకు మొత్తం 2 వేల కోడెలను పంపిణీ చేయించారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పశు వైద్య సిబ్బందిని నియమించారు. కోడెలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. గోశాలలోని జీవాలకు పచ్చగడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చగడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించడం జరిగింది. జీవాలకు నిత్యం పచ్చగడ్డి అందుబాటులో ఉంటుంది.

**ఆలయ అభివృద్ధి పనులపై ప్రత్యేక పర్యవేక్షణ**

వేములవాడ ఆలయ అభివృద్ధి పై మంతులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, వీ టీ డీ ఏ వైస్ చైర్మెన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తరచూ సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. రహదారులు, డ్రైనేజీ, భూసేకరణ, భద్రతా చర్యలపై ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. వేములవాడ పట్టణం, శ్రీ రాజరాజేశ్వర ఆలయం అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక గమ్యస్థానంగా అవతరించనుంది. ఆలయ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విప్ అది శ్రీనివాస్

**వేములవాడను టెంపుల్ సిటీగా మార్చడమే లక్ష్యం**

**ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే**

ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక వేములవాడ ను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నది. శృంగేరి పీఠాధిపతులు, వాస్తు పండితులు, ప్రముఖుల సలహాలు, సూచనలు మేరకు రాజన్న ఆలయాన్ని విస్తరిస్తున్నాము. భక్తులకు సులభంగా.. వేగంగా దర్శనం కల్పిస్తం..ఆలయ అభివృద్ధి కి సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసి ప్రత్యేక దృష్టి సారిస్తునందుకు ప్రత్యేక ధన్యవాదాలు

**ప్రణాళిక ప్రకారం పనులు. వీటీడీఏ చైర్మన్ సందీప్ కుమార్ ఝా**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వీ.టీ.డీ.ఏ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారు. ఆలయ విస్తరణ, రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తున్న వేములవాడ ప్రజలకు ధన్యవాదాలు. తెలిపారు

# సమాజ భద్రతలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి వెంటనే సమాచారం అందించాలి

- గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్

- రాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 13:** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ ల ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో రాం నగర్, సీతానగర్, మల్లికార్జున్ నగర్, కృష్ణ, లెనిన్ నగర్, 2ఏ మోరి, ఆర్ సి ఓ క్లబ్ ప్రాంతలలో 80 మంది సిబ్బంది తో 08 టీమ్ లను ఏర్పాటు చేసి మధ్యాహ్నం సమయంలో ఏకకాలంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించి ఈ ప్రాంతం లలో ఇండ్లలో సోదాలు చేసి అనుమానాస్పద వ్యక్తుల చెక్ చేయడం జరిగింది. సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాను విధించడం అదేవిదంగా ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు సిజ్ చేయడం జరిగింది. అనంతరం అక్కడి స్థానికులతో ఏసీపీ , సీఐ గార్లు మాట్లాడి ఆ ఆ ప్రాంతం లో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి గోదావరిఖని ఏసీపీ పలు సూచనలు, హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది మీమీ ప్రాంతం లో నివాసం ఉంటున్నారు. కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతం లో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవాలి అన్నారు. కొంతమంది మద్యం, గంజాయి వంటికి అలవాటు పడి, మీ ప్రాంతం యువత ను చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం కలదు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై మరియు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని మీ కాలనీ లో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మీమీ కుటుంబం లో ఉన్న పిల్లల పై తల్లితండ్రులు, పెద్దలు దృష్టి సారించాలని వారి యొక్క ప్రవర్తన, స్నేహాలు, కదలికలు వారు ఫోన్ లలో చెడు వీడియోలు చూస్తున్నారా, ఏమైనా ఆన్లైన్ గేమ్స్ ఆడుతున్నారా గమనించాలని, వారి అలవాట్లపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి. తమ తమ వాహనాలకు అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలి. ముఖ్యంగా యువత రేషన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేయడం, లైసెన్స్ లేక లేకుండా డ్రైవింగ్ చేయడం మైనర్ డ్రైవింగ్ చేయడం చేస్తు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. వారి వలన ప్రమాదం జరిగి ఎవరికైనా ఇబ్బంది కలిగితే బైక్ యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా వివరిస్తూ మనకెందుకులే అనుకోకుండా సమాజ భద్రత లో తమవంతు బాధ్యతగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం అని ఏసీపీ అన్నారు. కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఎస్సై రమేష్, భూమేష్, అనూష, టీజీఎస్పి ఎస్ ఐ లు నవీన్, రాజేష్, వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, టీజీఎస్పి సిబ్బంది పాల్గొన్నారు.

# యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి పైనే ఇక మా పోరాటం

- ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు - సీఎండి స్థాయి కమిటీ సమావేశాన్ని బహిష్కరించినట్లు వెల్లడి




**రామగిరి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి పైనే ఇక ఏఐటీయూసీ పోరాటమాని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు తెలిపారు. శనివారం సెంటినరీ కాలనీలోని కేఎల్ మహేంద్ర భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో సీఎండీ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన కారణాలను ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు వెల్లడించారు. గత సంవత్సరం నుంచి డైరెక్టర్ (పా), సిఎండి స్థాయిలో పలు సమస్యలపై చర్చలు జరిపినా, ఇప్పటివరకు ఒక్క సర్క్యులర్ కూడా జారీ జారి చేయకపోవడన్నీ నిరసిస్తూ సమావేశాన్ని బహిష్కరించినట్లూ తెలిపారు. యజమాన్యం అగ్రిమెంట్ చేసిన ఏ ఒక్క ఒప్పందానికి సర్కులర్ జారీ చేయకపోవడం కార్మికుల సమస్యలను జటిలం చేయడమేనని అన్నారు. జరిగిన ప్రతి సమావేశంలో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినా యాజమాన్యం, చివరికి అడ్వకేట్ జనరల్ అభిప్రాయాన్ని తీసుకోవాలనే సాకుతో కాలయాపన చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులందరినీ ఏకం చేసి, యజమాన్య మోసపూరిత వైఖరినీ ఎండగడతామన్నారు. యజమాన్యం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరినీ ఎక్కడికక్కడ ఎండగడతామని, దాని కోసం ఎంతటి పోరాటానికైనా వెనకడుగు వేసేది లేదని పునఃఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జూపాక రామచందర్, ఎం.ఆర్.సి.రెడ్డి, బండారి క్రాంతి కిరణ్, డిటి రావు, మల్లేష్, రంజిత్, గంధం శీను, ఎన్.రమేష్, శ్రీనివాస రెడ్డి, సంపత్, ఎం.సురేష్, శివ సురేందర్, పరిపూర్ణ, టీ.ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల డిక్లరేషన్ అమలు అయ్యేటట్లు చూడాలి

**దళిత శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ,**

**పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 13** దళితులకు 18 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు అయ్యేటట్లు చూడాలని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను దళిత శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్నీ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం నేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేస్తే దళితులకు న్యాయం జరుగుతుందని, ఆదిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు అందేలా చూడాలని విన్నవించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికి తెలంగాణలోని దళిత సమాజానికి ఇచ్చిన హామీలు రిజర్వేషన్ల పెంపు, అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు కావడంలేదని ఎమ్మెల్యేకు సన్ని, రవి వివరించారు. ఎమ్మెల్యే సత్యనారాయణ సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుపోయి చేవెళ్ళ డిక్లరేషన్ అమలు అయ్యేట్లు చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# సంక్షేమహాస్టల్లలో సౌకర్యాలతో కూడిన విద్య

**-వసతిగృహ సంక్షేమాధికారి శ్రీనివాస్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్13:** ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లోనే విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని వసతిగృహ సంక్షేమ అధికారి కంచెర్ల శ్రీనివాస్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయం వద్ద గల సంక్షేమ వసతిగృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులను, ఇతర అవసరాలను ప్రభుత్వం సమకూరుస్తున్నదన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వైద్య సదుపాయాలను కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టల్లల్లో విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు ప్రస్తుతం గొప్పగొప్ప హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్నారని వివరించారు. చివరి విద్యార్థి వరకు ప్రభుత్వ సదుపాయాలు అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తల్లిదండ్రులకు తెలిపారు. కాబట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో వసతిగృహ నాల్గవ తరగతి సిబ్బంది పద్మ, సరోజన, శైలజ, శంకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స పై అవగాహన




**రామగిరి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :**
సెంటినరీ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రకృతి వైద్య నిపుణురాలు లయన్ డాక్టర్ శరణ్య యాదవ్ విద్యార్థులు, మహిళలకు రక్తస్రావం, కాలిన గాయాలు, ఎముకలు విరిగిన సందర్భాల్లో తీసుకోవాల్సిన చర్యలు, సీపీఆర్ పద్ధతి, 108 అంబులెన్స్ వినియోగం గురించి వివరించారు. ప్రథమ చికిత్స జ్ఞానం ప్రతి ఇంటికి అవసరమైన ఔషదామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో వార్డెన్ సమావేశం



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 13**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థుల తల్లిదండ్రులతో వార్డెన్ సత్యనారాయణ శనివారం రోజున సమావేశాన్ని నిర్వహించారు ప్రభుత్వము నుండి వచ్చిన వస్తువులను విద్యార్థులకు అందజేశారు వాటిని విద్యార్థుల తల్లిదండ్రులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సైబర్ క్రైమ్ డిఎస్పీ కోత్వాల్ రమేష్




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి:**
సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ సైబర్ క్రైమ్ డిఎస్పీ కోత్వాల్ రమేష్ అన్నారు,శనివారం కరీంనగర్ బస్‌స్టాండ్‌లో సైబర్ క్రైమ్ పై కరీంనగర్ సైబర్ క్రైమ్ డిఎస్పీ కోత్వాల్ రమేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచితులకు బ్యాంక్ ఖాతా వివరాలు,ఏటీ,ఎం ఆధార్, పాన్‌కార్డు ఇతర వివరాలు తెలుపవద్దని అన్నారు,మాలిషియస్ ఏపీకే ఫైల్ స్కామ్స్,సైబర్ నేరాలపై వివరంగా వివరించారు,మోసానికి గురైన బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్, సిబ్బంది రవి పాషా,వసీం అక్రమ్,ఆర్టీసీ సిబ్బంది పోలీస్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు,

# లోక్ అదాలత్ ల్లో కక్షిదారులు సమస్యలు పరిష్కరించుకోవాలి

### పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి (డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి) సునిత కుంచాల



**మంథని, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**
లోక్ అదాలత్ ల్లో కక్షిదారులు స్నేహపూర్వక వాతావరణం లో సమస్యలు పరిష్కరించుకోవాలి పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాల అన్నారు. శనివారం మంథని సీనియర్ సివిల్ జడ్జీ కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమంలో శనివారం పాల్గొని ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశానుసారం లోక్ అదాలత్లో కక్షిదారులు రాజీమార్గమని, రాజీ చేసుకోవడం ఇరువురు గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. లోక్ అదాలత్ లలో కక్షిదారులు ఇరువురు స్నేహపూర్వ వాతావరణముతో కలుసుకొని, కోపాలు, భావోద్వేగా లేకుండా, డబ్బులు, సమయం వృధా కాకుండా వారి సమస్యలను పరిష్కరించుకోవడం ఇరువురి కి సంతోష కారమన్నారు. కక్షి దారులు రాజీమార్గంలో వచ్చినట్లయితే, ఒక ప్రక్క కోర్టుకు, మరొక ప్రక్క సమయం కూడా వృధా కాదని, ఇతర అత్యవసర కేసులో పరిష్కరించుటకు, సమయం దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మంథని కోర్టులలోని 271 కేసులు పరిష్కారమైనాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వి. భవాని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎ. సుధారాణి, ద్వితీయ శ్రేణి న్యాయాది కారిణి అనురాధ ,రెవెన్యూ డివిజనల్ అధికారి బి. సురేష్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, తహసీల్దార్ కుమారస్వామి, న్యాయవాదులు, వివిధ బ్యాంకుల అధికారులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 924 కేసులకు పరిష్కారం

**జమ్మికుంట, సెప్టెంబర్13 ( ప్రజాజ్యోతి ):**
హుజురాబాద్ కోర్ట్ లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 924 కేసులకు పరిష్కారం లభించింది..ఈ లోక్ అదాలత్ లో హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి .బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్షణికావేశంలో మనం పద్ధతులు మర్చిపోతామని తొందరపాటు వల్ల నేరం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని సమస్యలకు మూలం తొందరపాటు అని, రాజీ మార్గమే రాజా మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పద్మ సాయిశ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వీణా ప్రణతి, స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ సెకండ్ క్లాస్ టి




ఈశ్వరయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, ఏసీపి మాధవి, అదనపు పబ్లిక్ పాసిక్యూటర్ ఎన్ రామ్ ఉపేందర్, ఏజిపి జీ శ్రీనివాస్, ఏ వెంకటేశ్వర్ రావు, సిఐ కరుణాకర్, పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఓసీపీ-2 టీబీజీకేఎస్ నూతన ఫిట్ కమిటీ నియామకం



**రామగిరి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఓసీపీ-2లో నూతన ఫిట్ కమిటీ ప్రతినిధులను నియమించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి మార్గదర్శకత్వంలో నూతన ఫిట్ కమిటీ నియామకాన్ని చేపట్టినట్టు ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా పిట్ సెక్రటరీగా వేముల రవిశంకర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా వీరగోని సంతోష్ గౌడ్, బేస్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీగా చిప్ప సురేష్, రిలే-ఏ ఇన్‌చార్జ్‌గా బర్ల సుధాకర్, రిలే-బీ ఇన్‌చార్జ్‌గా పోయిల భూమయ్య, రిలే-సీ ఇన్‌చార్జ్‌గా సామల రాజులను నియమించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, నడిపెల్లి ప్రదీప్ రావు, గట్టు శ్రీనివాస్, రమేష్ ఊరడి, బోయిన్పల్లి శ్రీకాంత్ రావు, అలాగే డివిజన్ కమిటీ నాయకులు సుద్దాల తిరుపతి, గండి శ్రీనివాస్, దాసరి మల్లేష్, ఎండి షరీఫ్, ఎల్.పీ. ఫిట్ సెక్రటరీ వివి గౌడ్, ఇతర నాయకులు కొప్పుల సురేష్, కుమ్మరిగుంట వెంకటేశం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డిజెఎఫ్ పెద్దపెల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### డిజేఎఫ్ వ్యవస్థాపకులు మానసాని కృష్ణారెడ్డి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 13:**
పెద్దపల్లి పట్టణ కేంద్రంలో శనివారం డి జే ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించి పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని ఎంపిక చేసినట్లు డి జే ఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిలను ఎన్ను



కున్నామన్నారు.. ప్రత్యక్ష పద్ధతిలో జరిగిన ఎన్నికలోజిల్లా అధ్యక్షుడిగా కన్నూరి రాజు, ప్రధాన కార్యదర్శి గా కన్నూరి జేష్, కోశాధికారిగా పేయ్యాల రమేష్ లు విజయం సాధించడం.జరిగిందన్నారు.. డిజె ఎఫ్ సభ్యులందరూ 101 హాజరుకాగా 98 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ డీజే ఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని, వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని సూచించారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై

# పిడి యాక్ట్ అమలు చేస్తాం

**-శాంతి భద్రతలకు భంగం కలిగించే రౌడీషీటర్ బండి శ్రీకాంత్ పై పీడి యాక్ట్ అమలు.**

**నిందితునికి కరీంనగర్ జైల్లో పీడి ఉత్తర్వులు అందజేత -౼జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్.**




**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండిఏతరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తునిగా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగింది. ఇట్టి నిందితునిపై గతంలో హత్య ,పలు హత్యయత్నం లు , దొంగతనాలు,బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగింది.ఈ సందర్భం గా ఎస్పి మాట్లాడుతూ సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాము. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ (ఎక్సటర్నమెంట్ ఆర్డర్స్) కూడా అమలు చేస్తాము. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఔషధాల పంపిణీ సమయంలో బాధ్యత

## రోగి కౌన్సిలింగ్ ప్రాముఖ్యత



**గొల్లపల్లి, సెప్టెంబర్ 13, శనివారం (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్క మానవునికి ఔషధాన్ని అందించడం అనేది కేవలం ఒక మాత్రను లేదా సిరప్‌ను ఇవ్వడం మాత్రమే కాదు అది ఒక వైద్యసేవ రోగి ప్రాణాలతో సంబంధమున్న పవిత్రమైన కర్తవ్యంఅని జి.కోటేశ్వరరావు, జాతీయ అధ్యక్షులు, డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ మా ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతి ఔషధం వెనుక ఒక వైద్యుని ఆలోచన శాస్త్రీయ పరిశోధన రోగి శరీర నిర్మాణానికి తగ్గ చికిత్సా విధానం ఉంటుంది కాబట్టి ఫార్మాసిస్టు ఇచ్చే ఔషధం సరిగ్గా రాసిన ప్రిస్క్రిప్షన్‌కు అనుగుణంగా ఉండాలి రోగికి ఏ సమయంలో ఎంత మోతాదులో ఎలా వాడాలో స్పష్టంగావివరించాలిఉదాహరణకు ఆహారానికి ముందు వాడాలా? ఆహారం తర్వాత వాడాలా? నీటితో తాగాలా లేక పాలు, రసాలు వాడకూడదా? అనే విషయాలు చెప్పడం చాలా ముఖ్యం అని తెలిపారు అలాగే రోగి వయస్సు ఆరోగ్య పరిస్థితి ఇతర వ్యాధులు తీసుకుంటున్న మరొక మందులు అన్నింటినీ గుర్తించి ఔషధం వల్ల కలిగే దుష్ప్రభావాలు లేదా జాగ్రత్తలు ముందుగానే రోగికి తెలియజేయాలి ఫార్మాసిస్టు కేవలం మందులు ఇచ్చే వ్యక్తి కాదు రోగి నమ్మకానికి అద్దం పట్టే వ్యక్తి అని స్పష్టం చేశారు ప్రతి రోగి తన సమస్యను తన పరిస్థితిని అర్థం చేసుకొని ఇచ్చిన సలహాలు పాటిస్తేనే చికిత్స ఫలిస్తుంది కాబట్టి కౌన్సిలింగ్‌ను నిర్లక్ష్యం చేయకూడదు ఫార్మాసిస్టు రోగి స్నేహితుడిగా సలహాదారుడిగా ఉండాలి అని అన్నారు

## నేడు లోకమాత పొచమ్మతల్లి

## ఆలయంలో అన్నప్రసాద వితరణ



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్13, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణం పూరనిపేట లో కొలువైన ఉన్న శ్రీ లోకమాత పొచమ్మతల్లి దేవాలయం లో గత నెల ఆగస్ట్ లో 20 వ తారీకు నుండి 23 వ తారీకు వరకు జరిగిన 63 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలో ని మాతలు అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యాన్ని వండి అమ్మవారి దివ్య ప్రసాదంగా 2025 సెప్టెంబర్14 ఆదివారం రోజున ఉదయం12 గం.లకు ప్రారంభం అగును అని ఈ అన్నప్రసాద కార్యక్రమంలో పట్టణ ప్రజలు భక్తులు ప్రతి ఒక్కరు పాల్గొనగలరని ఆలయ కార్యవర్గం తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి




**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి:**

ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు,శనివారం గొల్లపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను రూరల్ పోలీసులు పట్టుకున్నారు,ఈ సందర్భంగా రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి అరవింద్ (22),కొత్తూరి నవీన్ (29),దర్శనాల రాకేష్ (25),అలివేణి సంతోష్ (32),అలివేణి వేణు(28),అనే వ్యక్తులు తమ ట్రాక్టర్లలో అక్రమంగా గొల్లపల్లి శివారులోని వాగు నుండి ఇసుక తరలిస్తుండగా వారిని ట్రాక్టర్ తో పాటు పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు,ఇసుక అక్రమ రవాణా ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే దాని గురించి పోలీసులకు తెలియజేయాలని ప్రజలను సిఐ కోరారు,



## నలంద కళాశాలలో


## ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు




**జగిత్యాల టౌన్, సెప్టెంబర్13, ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాల బీఎస్సీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ మీరంతా జెన్ జెడ్ యువత అని జెన్ జెడ్ యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని నేపాల్ యువత మనకు చూపించారని మీరు కూడా మీ యొక్క తెలివితేటలు ఉత్సాహాన్ని శక్తి యుక్తులను సరియైన దారిలో గనక ఉంచితే ఏదైనా సాధించగలరని మిమ్మల్ని సరియైన దారిలో నడిపించడానికి నలంద కళాశాల ముందుంటుందని మీరు కళాశాల ఇచ్చే కార్యక్రమాలను సూచనలను పాటిస్తూ విద్యార్థులు ప్రపంచానికి ఆదర్శవంతమైన జెన్ జెడ్ యువతగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నవ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిచే గత సంవత్సరం కార్పోరేట్ ఉద్యోగాలు సాధించిన మరియు క్యాంపస్ సీట్లు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బిఎస్సి విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు టౌన్ 3 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత




**జగిత్యాల,సెప్టెంబర్13,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణం లో 2025 సెప్టెంబర్14 ఆదివారం రోజున ఉదయం 9:30 నుండి11:30 వరకు జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిదిలోని భవానినగర్ బుడుగజంగాలకాలని ,అయ్యప్పగుడి ,శాంతినగర్, పద్మనాయక దగ్గర,కరీంనగర్ డైరీ , కరీంనగర్ రోడ్ ఏరియా, నర్సింగాపూర్ రోడ్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఏరియాలో 11 కేవి డైరీ ఫీడర్ పైన చెట్ల కొమ్మలు తొలగించుట ఉండటం మూలంగా విద్యుత్ సహకరించగలరు అని కె.గంగారాం జగిత్యాల డివిజనల్ ఇంజినీర్ విద్యుత్ శాఖ వారు తెలిపారు

## వాసవి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్య వైశ్య ఉపాధ్యాయులకు సన్మానం




**జగిత్యాల,సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం లో 2025 సెప్టెంబర్ 13 శనివారం రోజున కొత్త సురేష్ ఫంక్షన్ హాల్ లో శ్రీ వాసవి ట్రస్ట్ జగిత్యాల వారీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యాయ ఉత్సవ్ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 200 మంది గురువులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు వాసవి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువులను ఘనంగా సన్మానించారు. వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ వైశ్యులు కేవలం వ్యాపారం చేసుకోవడమే కాదు రాజకీయాల్లోకి వచ్చి వైశ్య జాతిని ముందంజలో నిలపాలని అని అన్నారు.ఈ కార్యక్రమానికి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, వాసవి ట్రస్ట్ చైర్మన్ పబ్బ శ్రీనివాస్, కన్వీనర్లు కొత్త సునీల్, నూనె శ్రీనివాస్, చెట్ల పవన్, గుండా కార్తీక్, కాసం రాజశేఖర్,జగిత్యాల జిల్లా మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి,మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు,ఆర్యవైశ్య సత్రం చైర్మన్ బుస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగిత్యాల అర్భన్, సెప్టెంబర్13,ప్రజాజ్యోతి**

జగిత్యాల అర్భన్ గ్రామం లలో 2025 సెప్టెంబర్14 ఆదివారం రోజున ఉదయం 09:00 గంటల నుండి 12:00 గంటల వరకు 11 కేవీ సోమనపల్లి ఫీడర్ లో 11 కెవి లైనులకి దగ్గర ఉన్న చెట్టుకొమ్మలు తొలగించడం వలన అర్భన్ గ్రామం లు అయిన హబ్సిపూర్, సంగంపల్లి, సోమనపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును విద్యుత్ వినియోగదారులు మాతో సహకరించగలరు అని విద్యుత్ శాఖ ఏ ఏ ఈ బి .సుందర్ పొలాస వారు తెలిపారు

## పదవి పోతుందనే భయంతోనే ఫిరయింపు ఎమ్మెల్యే లు అబద్దాలు ఆడుతున్నారు

**నమ్మి ఓట్లేసిన ప్రజలను నట్టేట ముంచారు.**

**ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తన నైతిక చిత్తశుద్ధిని కాపాడుకోవాలి.**

**ౖజిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.**



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి శనివారం రోజున మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాప భీతి కాదు పదవి పోతుందనే భయంతోనే ఫిరయింపు ఎమ్మెల్యే లు అబద్దాలు ఆడుతున్నారు.కేటీఆర్ ఎమ్మెల్యేల చోరి అంటూ లో పెట్టిన పోస్ట్ పై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి.రాజ్యంగం పట్టుకొని ప్రజాస్వామ్యం అంటూ రాహుల్ గాంధీ దేశంలో తిరగడం కాదు.తెలంగాణ లో తిరగలి.రాజీవ్ గాంధీ ఆకాంక్షలకి రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తుంటే సోనియా, రాహుల్ మౌనం వహించడం దుర్మార్గం. గాంధీలా పార్టీలో గాడ్సే లాగ రేవంత్ రెడ్డి పాలన ఉంది.అభివృద్ధి ముసుగులో ఫిరయింపులకు దారి తెరిచారు. నమ్మి ఓట్లేసిన ప్రజలను వంచించి, నమ్మిన పార్టీని, నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచారు.అనర్హత నీడలో అంతులేని భయంతో అబద్దలతో ఫిరాయింపు ఎమ్మెల్యే లు కాలం గడుపుతున్నారు.నిజం ఎప్పటికి దాగదు.ఎన్నటికో ఒకనాడు పాపం పండక మానదు.పదవి గండం రాగానే బీఆరెస్ లో ఉన్నామని బుకయిస్తున్నారు.పార్టీ మారి ప్రజలకు చేసిన సంక్షేమమేంటో, ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటో, తెచ్చిన నిధులు ఎన్నో శ్వేత పత్రం విడుదల చెయ్యాలి. ఫిరాయింపు ఎమ్మెల్యే ల విషయంలో స్పీకర్ తన నైతికత చిత్త శుద్ధిని కాపాడుకోవాలి.స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారి, తాము పార్టీ మారలేదు, అభివృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నాం అని మాట్లాడ్డం విడ్డురం.అన్ని నియోజకవర్గం లను ఒకేలా చూడడం ప్రభుత్వం బాధ్యత.ఆ మాత్రం అయినా అటు ప్రభుత్వం కు, ఇటు పార్టీ ఎమ్మెల్యే లకు తెలియకపోవడం విచారకరం.అభివృద్ధి నిరంతర ప్రక్రియ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన చెయ్యాల్సిందే.అలాంటప్పుడు పార్టీ మారడం వెనుక దురుద్దేశం తప్ప, అభివృద్ధి ఆలోచన ఎక్కడ ఉంది? అర్ధరాత్రి దొంగల్లా పార్టీ మారి నేను పార్టీ మారలేదని, ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నాని బుకయించడం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదు.స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారాని, స్థానిక కాంగ్రెస్ నేతలు గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేశారు.దేశం మొత్తం ఫిరయింపు ఎమ్మెల్యే ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బంది చూసింది.అయినా దేవుని కండువా, మూడు రంగుల జెండా అని మాట్లాడ్డం సిగ్గు చేటు.కరీంనగర్ మీటింగ్ లో పాడి కౌశిక్ రెడ్డి లోకల్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ని నీలాదీస్తే నేను కాంగ్రెస్ లోనే ఉన్న మాట్లాడాడు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటామన్నాడు ఇంకా కూడా అతను ప్రభుత్వం తో పనిచేస్తున్న అని బుకయిస్తున్నాడు.రాజ్యాంగం పై దేశ అత్యున్నత న్యాయస్థానం పై పూర్తిగా విశ్వాసం ఉంది. న్యాయం గెలుస్తుందని విశ్వసిస్తున్నాం .ప్రజ క్షేత్రంలో ఫిరయింపు ఎమ్మెల్యే లకు గుణపాఠం తప్పదు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ అర్బన్ రాయికల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ సీనియర్ నాయకులు సాగి సత్యం రావు ఐయిల్నేని వెంకటేశ్వర్ రావు చింత గంగాధర్ ప్రసాద్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ ఎల్లా రాజన్న గంగారం లక్ష్మణ్ రావు నాయకులు నక్క గంగాధర్ కిషోర్ అనంతుల గంగారెడ్డి అనురాధ సాగర్ రావు హరీష్ సన్నిత్ రావు గాజుల శ్రీనివాస్ జూనెద్ గంగిపిల్లి వేణు మాధవ్ ప్రణయ్ భగవాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు చెక్

**ఐఎంఏ , గైనకాలజీ అసోసియేషన్ జగిత్యాల**



**జగిత్యాల టౌన్, సెప్టెంబర్13, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలో ఐఎంఏ హాల్ లో జరిగిన కార్యక్రమంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణను వ్యాక్సిన్ తో చెక్ పెట్టవచ్చని, వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి చేరే విధంగా కృషి చేద్దామని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పిలుపునిచ్చారు.జగిత్యాల ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల , గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు.హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ పేర్కొన్నారు. దేశంలో క్యాన్సర్ మరణాలు రోజు రోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని గైనకాలజీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి శ్రీలత పేర్కొన్నారు. 9 సంవత్సరాలు నిండిన నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతి నెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి కోరారు. జగిత్యాల పట్టణ ప్రజల చైతన్యంతో శనివారం రోజు జరిగిన వ్యాక్సినేషన్ లో 59 మంది బాలికలు, మహిళలు వ్యాక్సినేషన్ చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డా హేమంత్, ప్రధాన కార్యదర్శి డా ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి , గైనకాలజీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా శ్రీలత, కోశాధికారి డా సుధీర్ కుమార్, డా వోడ్నాల రజిత, -డా స్వరూప ఐ ఎం ఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ స్వరూప, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.